జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 27 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

## సబ్బితంలో సీతారామాంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ



2లో... ▸



## ధాన్యం కొనుగోలును...
# సమర్థవంతంగా చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష**

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి )*

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికార యంత్రాంగం సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్రముఖ్యమంత్రి,రాష్ట్రపౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో దాదాపు. 8 012 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్న రకం,దొడ్డురకం దాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డుదారులకు,

మిగతా 2లో... ▸



# రియల్ పోలీస్ ఆఫీసర్

**అభిషేక్ మొహంతి ఐపిఎస్**

**నేరస్తులకు దడ పుట్టిస్తున్న పోలీస్ కమిషనర్**

**నగరంలో కబ్జాదారుల పై సీపీ కన్నెర్ర**

**కబ్జాలపై ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్**



*కరీంనగర్ క్రైం, నవంబర్ 26, ప్రజాజ్యోతి,*

కరీంనగర్ పోలీసు కమిషనర్ గా అసెంబ్లీ ఎన్నికల సమయంలో బాధ్యతలు తీసుకున్న అభిషేక్ మొహంతి ఎన్నికల అనంతరం భూ కబ్జా దారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రియల్ పోలీస్ ఆఫీసర్ గా బాధితుల మనుసుల్లో నిలిచిపోయారు,ఇందు కోసం ఏకంగా ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి కబ్జాదారులకు నిద్ర లేకుండా చేస్తున్నారు,పేకాట స్థావరాలు,ఇసుక దందాలు,చిట్ ఫండ్ మోసాలపై బాధితులకు సీపీ అభిషేక్ మొహంతి న్యాయం చేస్తున్నారు.

మిగతా 2లో... ▸

## విద్యార్థుల హస్తకళలను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి )*

వివిధ పాఠశాలల్లో, కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు తయారు చేస్తున్న హస్తకళ వస్తువులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు.మెప్మా, ఐకెపి,మహిళా ప్రాంగణం,కేజీబీవీ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులు తయారు చేసే హస్తకళల పై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన హస్తకళలకు సంబంధించిన ఎగ్జిబిషన్ ని త్వరలో

మిగతా 2లో... ▸



**ఇచ్చిన మాట ప్రకారమే గ్రామ ప్రధాన రహదారికి భూమి పూజ చేశాం...**

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

## మంగళపల్లి గ్రామ ప్రజల
# చిరకాల వాంఛ నెరవేర్చి తిరుతా..

*కోనరావు పేట నవంబర్ 26 (ప్రజాజ్యోతి ):*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మంగళ పల్లి గ్రామంలో 1 కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణనికి, 1 కోటి 90 లక్షలతో కొలనూరు రామన్నపేట మధ్య రోడ్డు బ్రిడ్జి నిర్మాణనికి,మల్కాపేట గ్రామంలో రామలయనికి 90 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,మహిళలు ప్రభుత్వ విప్ కు బతుకమ్మలు,బోనాలతో ఘన స్వాగతం పలికారు.. ఆనంతరం మల్కాపేట గ్రామంలో నిరామాలయంలో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరిందని గత ప్రభుత్వ హయాంలో నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీసం పట్టించుకునే పాపాన పోలేదని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమి పూజ నిర్వహించన్నన్నారు. మధ్య తరగతి భావజాలం ఉన్నవారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనమని ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్నని 11 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటున్ననని వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి శంకుస్థాపన జాతర జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,పంచాయితీ రాజ్ మంత్రి సితక్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని 13 పనులకు 13 కోట్ల 40 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరుగుతుందని మొన్న వేములవాడకు ముఖ్యమంత్రి

మిగతా 2లో... ▸

## విద్యార్థుల హస్తకళలను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు అందమైన కళాకృతులను తయారు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసే జ్యువెలరీ, డెకరేషన్ వస్తువులు, డోర్ మ్యాట్లు, కాగితంతో తయారు చేసే కళాకృతులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. వీటిని మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో వస్తువుల ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డిసి స్వరూప రాణి, మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డీ.ఎం.సీ శ్రీవాణి పాల్గొన్నారు.

## మంగళపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చి తిరుతా....



(మొదటి పేజీ తరువాయి... )

వచ్చిన రోజు వరాల జల్లు కురిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకొస్తున్నామని ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 10 లక్షల ఆరోగ్యశ్రీ పెంపు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామని కొనుగోలు కేంద్రాల్లో గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి రైతులు తేడా చూస్తున్నారని దేశ చరిత్రలో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని దేశానికి తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండేలా రైతు రుణమాఫీ చేశామన్నారు .గత ప్రభుత్వం రైతు రుణ మాఫీ పేరిట పావలా పావలా చేసింది తప్ప రైతులకు చేసిందేమీ లేదని వేములవాడ ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు,ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మల్కాపెట రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేసి నీటితో నింపుతామని మీకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని మన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు కచ్చకాయల ఎల్లయ్య,బాలరాజు,తాళ్లపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్, రుక్మిణి,పెంతల శ్రీనివాస్,అజీమ్ పాషా,మానుక సత్యం, బొయిని దేవరాజు,ఏదురుగట్ల అంజయ్య,బందెల సదానందం,నాయిని ప్రభాకర్ రెడ్డి,బాలరాజు,సల్ల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ



**ముస్తాబాద్ నవంబర్ 26(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 'మన ఊరిలో పనుల జాతర' కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన మద్దికుంట ఎల్లయ్య అనే రైతు పశువుల పాక నిర్మాణంకు భూమి పూజ చేసిన మండల ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింహులు,మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్,మోర్రయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్,అధికారులు మండల ఎమ్మార్వో సురేష్,ఎంపీడీవో బిరయ్య,ఏపీవో ఆనంద్ మోహన్,పంచాయతీ కార్యదర్శి రమేష్,ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును సమర్థవంతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి... )

వసతిగృహాలు, గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందున ఆ దిశగా సన్నరకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఇతర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూకంలో తరుగు చేయకూడదని, ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ లలో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు ఆలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 30న రైతు పండగ విజయోత్సవం లోపు రైతుల ఖాతాలలో 2 లక్షల రూపాయలలోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్,మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి కలెక్టరేట్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అడిషనల్ కలెక్టర్లు, మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనుగోలు పూర్తయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పనిచేయని తేమ యంత్రాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, ధాన్యం శుభ్రపరిచే క్లీనర్లు, ఆరబెట్టే పరికరాలను కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ

**పెద్దపల్లి / సుల్తానాబాద్ నవంబర్ 26(ప్రజా జ్యోతి )**



పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామం లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయాన్ని 50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ అన్నారు. మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ సబ్బితం సీతారామంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి విచ్చేసిన రేఖకు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి, ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజల అభీష్టం మేరకు సబ్బితం గ్రామంలో ఉన్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేసుకుని 50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన చేశామని, వీటిని సకాలంలో నాణ్యతతో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని మంత్రి పేర్కొన్నారు. సబ్బితం గ్రామంలోని ఆలయానికి పూర్వపు చరిత్ర ఉందని, ఇక్కడ విగ్రహాలు పక్కన ఊరి వారు తీసుకుని వెళ్తే , మళ్లీ తీసుకుని వచ్చి ప్రతిష్టించి ఆలయం నిర్మించడం జరిగిందని , ఎక్కడ శ్రీ సీత, రామ, ఆంజనేయ స్వాములతో పాటు ఈశ్వరుడు, నవగ్రహాలను కూడా ప్రతిష్టించారని, సబ్బితం గ్రామానికి నమ్మకమైన ఆలయంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం ఉందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆలయాన్ని దేవదాయ శాఖలో కలపాలని కోరిన మేరకు దేవాదాయ శాఖ లో విలీనం చేసి అభివృద్ధికి నిధులు మంజూరు చేసే శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన దేవదాయ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లిలో అనేక దేవాలయాలు ఉన్నాయని, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి మంత్రిని తీసుకువెళ్లి స్వామి దర్శనం చేయించి ఆలయ అభివృద్ధి గురించి చర్చించాలని భావించినప్పటికీ మంత్రి సబ్బితం గ్రామానికి రావడం చాలా సంతోషకరమని అన్నారు. సబితం దేవాలయం పురాతనమైన ఆలయం అని, ఎక్కడ పురాతన ఆంజనేయస్వామి ఉండే వారిని, వారికి ఆలయం నిర్మించేందుకు భూమి ఇవ్వడమే కాకుండా నిర్మాణంలో కూడా పాలు పంచుకున్న ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సరం గడిచిందని, మిగిలిన అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు 50 లక్షల రూపాయలు మంత్రి కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప పలు గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు తోపాటు పలువురు పాల్గొన్నారు

# రియల్ పోలీస్ ఆఫీసర్



**కరీంనగర్ క్రైం, నవంబర్ 26,ప్రజాజ్యోతి,**

**కబ్జారాయుళ్లు పేట్రేగిపోయారు**

గత ప్రభుత్వ హయాంలో నగరంలో కబ్జారాయుళ్లు పేట్రేగిపోయారు.ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేశారు. పైసా పైసా కూడబెట్టి జాగ కొనుక్కుంటే అక్రమార్కులు భయపెట్టి గుంజుకున్నారని,లేదంటే వారు చెప్పిన ధరకు విక్రయించాలని బెదిరించారని బాధితులు వాపోతున్నారు.మధ్యతరగతి వర్గాలు ఆడ పిల్లల పెళ్లి కోసమే,పిల్లల చదువు కోసమే కష్టపడి కొనుక్కున్న జాగలో కబ్జాదారులు గద్దల్లా వాలుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ సీపీని కలిసి ఫిర్యాదులు చేస్తున్నారు,

**తప్పుడు పత్రాలు సృష్టించి..**

నగరంలో కబ్జారాయుళ్ల మోసాలు మితిమీరిపోయాయి.ఖాళీ స్థలం కనిపిస్తే చాలు స్థలం పూర్వ వివరాలు సేకరించి,హద్దులు మార్పించి,సంవత్సరాల క్రితమే కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టిస్తూ స్థల యజమానుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అంతేకాదు, కబ్జా చేసిన భూమిని అమ్మకానికి పెడుతూ లక్షల్లో అడ్వాన్సులు తీసుకుంటున్నారు. అసలు విషయం బయటికి తెలిశాక ఇటు అసలు భూ యజమానులు,అటు కొనుగోలు దారులు ఇద్దరు లబోదిబోమంటున్నారు.

**కబ్జాల పై సీపీ అభిషేక్ మహంతి ప్రత్యేక దృష్టి**

భూకబ్జాల పై సీపీ అభిషేక్ మహంతి ప్రత్యేక దృష్టి సారించడంతో వేలల్లో ఫిర్యాదులు రావటం సంచలనంగా మారింది.ఎకనామిక్ అఫెన్సెస్ బృందాలను ఏర్పాటు చేయడంతో వేల సంఖ్యలో బాధితులు ఫిర్యాదులు చేశారు. టి ఆధారంగా ఇప్పటికే కొందరిని అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇటీవల పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లు, కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు, పేకాట స్థావరాలపై కూడా సీపీ మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు.ఓ నేతకు దగ్గరి వ్యక్తి సంబంధించిన హోటల్ పై దాడి చేసి పేకాట రాయుళ్లను అరెస్టు చేయడం సంచలనం రేపింది. మానకొండూరు మండల కేంద్రంలోని ఓ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ లో ఓ బిఆర్ఎస్ నాయకుడు కీలకంగా వ్యవహరించారు.డబ్బులు ఇవ్వకుండా బెదిరించి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేయించిన బీఆర్ఎస్ నేతతో పాటు సహా 21 మంది పై కేసు నమోదు చేశారు. ఎంవేములవాడకు చెందిన ఓ వ్యాపారికి లేని భూమిని ఉన్నట్లు కాగితాలు సృష్టించి, రూ.కోటి 37 లక్షలకు రేకుర్తి కార్పొరేటర్ భర్త కృష్ణగౌడ్ విక్రయించాడు. మోసం గ్రహించిన బాధితుడి ఫిర్యాదుతో విచారించిన సీపీ అభిషేక్ మహంతి కృష్ణగౌడ్ ను అరెస్టు చేసి జైలుకు పంపించారు.ఇలా చాలా మంది బాధితులకు న్యాయం చేస్తున్న సీపీని నగర ప్రజలు అభినందిస్తున్నారు,



# గురుకుల పాఠశాలను పర్యటించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**రాయికల్, నవంబర్ 25, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా రాయకల్ మండలం లోని అల్లీపూర్ గ్రామంలో జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక పర్యటించి...పాఠ శాలలోని వంటశాల పరిశీలించారు . కిచెన్ ( వంటశాల ) చూస్తుండగా క్వాంటిటీ లేని వంటలు నాణ్యత లోపం అన్నం ఉడకకా బియ్యం లాగా పెరుగు పప్పు సాంబారు క్వాంటిటి లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి... అనంతరం విద్యార్థులతోమాట్లాడారువిద్యాతో పాటు అన్ని సౌకర్యాలు బాగున్నాయి మరుగుదొడ్ల సౌకర్యం బాగుంది అని తెలిపారు. పప్పు సాంబారు నాణ్యత లేదు వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సింది గత వారం రోజుల నుండి గుడ్లు ఇవ్వలేదు నిన్న గుడ్డు పెట్టారు అని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూనేను కిచెన్‌లోపరిశీ లించి మీ దగ్గరకు వచ్చాను నేను చూశాను అని విద్యార్థులకు తెలిపారు. టిఫిన్ ఎం ఇస్తున్నారు మాంసం గుడ్లు ఎన్ని సార్లు ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారు వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్న ఇచ్చారు అని తెలిపారు . జీవన్ రెడ్డి విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం 5 సార్లు గుడ్లు ఇవ్వాలి మీకు ఇస్తున్నార అని అడిగారు . విద్యార్థులు ఇవ్వడం లేదు అని చెప్పడంతో కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కొరత పెడుతున్నారు పాల నుండి పెడితే ఏది పిల్లకు సరైన క్వాంటిటి క్వాలిటీ అందించడం లేదు . జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు . సమస్య తెలుసుకొని పాఠశాలలో పర్యటించి మా సమస్యని పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలోని ప్రతి పౌరుడు 'భారత రాజ్యాంగాన్ని' గౌరవించాలి

**-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



**కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి**

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరుడు గౌరవించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.మంగళవారం కోరుట్లలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోరుట్ల సిఐ సురేష్‌బాబుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి విద్యాలయంలో భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్పించాలని చిన్న నాటి నుండే పిల్లలకు రాజ్యాంగం పట్ల అవగాహన పెరిగి దాని విలువలతో పాటు సమాంతర సౌరబాలు వెల్లువిరుస్తాయని తమకై పొందుపర్చిన హక్కులు తెలుస్తాయన్నారు.హమారా సంవిదాన్ హమారా స్వాభిమాన్ పేరిట భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాలు చేయడం అభినందనీయమని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి,కౌన్సులర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్,పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు చిట్యాల లచ్చయ్య,పసుల కృష్ణ ప్రసాద్, బలవంతుల సురేష్, మోర్తాడ్ రాజశేఖర్, ఎస్‌మహేష్,అల్లం రాజమౌళి,భః పెల్లి నగేష్,కండ్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## యాదగిరి ఎమ్మెల్సీగా గెలవాలని ముడుపు



**చొప్పదండి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):**

ట్రస్మా రాష్ట్ర నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీగా గెలవాలని ముడుపు కట్టారు. చొప్పదండి పట్టణం లోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మ రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి పలువురు కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజ కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించి భక్తుల కోరిక మేరకు ముడుపు కట్టి అమ్మ వారి సన్నిధానంలో ఉంచినారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలను తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పట్టణంలోని పలువురు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవాలయానికి బోరు, మోటార్ మంజూరు



**చొప్పదండి ,నవంబర్ 26 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండల కేంద్రంలోని దుర్గమ్మ దేవాలయానికి మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోరు, మోటార్ మంజూరు చేశారు. చాకుంటలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యేకు దుర్గగుడి, సమ్మక్క సారలమ్మ గద్దెల కార్యనిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య వినతి పత్రం సమర్పించారు. నీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే సత్యం వెంటనే నిధులు మంజూరు చేశారు.కాగా అడగగానే వెంటనే నిధులు మంజూరు చేసిన భక్తుల ఇక్కట్లు తొలగించిన ఎమ్మెల్యేకు చీకట్ల లచ్చయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు పురం రాజేశం, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణహరి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## చొప్పదండి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**చొప్పదండి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ ద్వారా సాగు చేసే పద్ధతిని వివరించారు. విత్తనాలు విత్తే పద్ధతిని, పురుగు మందులు పిచికారి చేయడం, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. దుక్కి దున్నకుండా మొక్కజొన్న సాగు చేసే విధానాన్ని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమెల్యే డా..సంజయ్ కుమార్**



**రాయికల్,నవంబర్-25, (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ దినోత్సవం లో భాగంగా రాయికల్ మండలం అల్లిపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . రాజ్యంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి, సామూహిక ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు,మండల నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు,యువకులు,ప్రజలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంపై సమదృష్టి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి ,నవంబర్ 26 (ప్రజాజ్యోతి):**

మండలంలోని చాకుంటలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం జన రంజక పాలనను సాగిస్తున్నదని అన్నారు. విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిర కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్, నవంబర్ 25, ప్రజాజ్యోతి

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో తంగెళ్ల రమేష్ ఆధ్వర్యంలో వినోద్ కుమార్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా కిష్టం పేట్ సింగరావుపేట్ అల్లిపూర్ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ..వయసు పై బడిన తర్వాత కంటి చూపు ప్రధానం అన్నారుప్రభుత్వ పరంగా కాకుండా ఆర్గనైజేషన్ ద్వారా లయన్స్ క్లబ్ వారు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించడం అభినందనియం ఇలాంటి సేవలు ఇంకా అందించాలని తాటిపాముల వినోద్ కుమార్ ని అభినందించారుబీర్పూర్ సారంగపూర్ మండలాలో కూడా ఉచిత వైద్య నేత్ర శిబిరాలను నిర్వహించాలి అని వినోద్ కుమార్ ను సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




జమ్మికుంట, నవంబర్26, ప్రజాజ్యోతి:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యాక్షులు ఎం.సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యంగాపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచంలోనేభారతరాజ్యాంగం అతి పెద్దలిఖితరాజ్యాంగ మని అన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించాలనీ, దేశ గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు.. రాజ్యాంగ ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం మాధవి, డాక్టర్ కె.రాజేంద్రం, డాక్టర్ గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి, ఎల్.రవిందర్, పి.శ్రీనివాస్ రెడ్డి. ఉమాకిరాల్, కిరణ్ కుమార్, మమత, రమేష్,రవి ప్రకాశ్, సుష్మ, ప్రకాంత్,అరుణ్ విద్యార్థిని పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు నిరసన

గోదావరిఖని, నవంబర్ 26(ప్రజాజ్యోతి)




రైతు వ్యతిరేక 3నల్ల చట్టాలు,కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఐఎఫ్టియు గోదావరిఖని లో ఆందోళనకు దిగింది .మంగళవారం పైలాన్ చౌరస్తాలో యూనియన్ నాయకులు,కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఇ.నరేష్,అఖిలభారత రైతు,కూలీ సం ఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని,ఈ చట్టాలను రద్దు చేసేవరకు దశలవారిగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నాయకులు ఎం దుర్గ య్య,ఎడ్ల రవికుమార్,పైడిపల్లి రమేష్,ఎం కొమురయ్య, ఐ.సాంబయ్య,కే. మల్లేశం, ఈ.సతీష్,ఎండి పాషా,డి.కృష్ణారెడ్డి,గుండు రాజ య్య,గురుదత్త సాయి,ఎన్ బాలకృష్ణ,కాసర్ల మల్లేష్,సదయ్య, జనార్ధన్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):



గంగాధర మండల కేంద్రంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం శంకు స్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక వేస్తుందని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని ఆకాంక్షించారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,పడాల రాజన్న,తాళ్ళ శ్రీనివాస్, రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, బట్టు లక్ష్మణ్ నారాయణ ,కర్ర విద్యాసాగర్ రెడ్డి, వోడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,జాగిరపు శ్రీనివాస రెడ్డి,పడితపల్లి కిషన్, అట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**–ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ...**

**చిగురుమామిడి మండల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి కమిటీల ఎన్నిక...**

చిగురుమామిడి నవంబర్ 26 (ప్రజాజ్యోతి)



ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ ఆరోపించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి మండల కమిటీల ఎన్నిక మండల ఇన్చార్జి కాథ మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీల నిర్మాణంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా రామంచ గ్రామానికి చెందిన దొబ్బల బాబు నియామకం అయ్యారు.ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు గా నవాబుపేట గ్రామానికి చెందిన మట్టెల లక్ష్మణ్ మాదిగలను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ తునికి వసంత్ లు నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దండు అంజయ,జిల్లా అధికారప్రతినిది జిల్లేల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులుచెంచాల నవీన్ మాదిగ,జిల్లా అధ్యక్షులు ఏడెల్లి సంపత్ మాదిగ,జిల్లా కార్యదర్శి అదిమల్లయ్య,బెజ్జంకి అంజయ్య, పాల్గొన్నారు.

# ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చొప్పదండి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):



ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 10 వ జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కానిగంటి రాజమౌళి అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఇన్చార్జి ప్ర.ఉ. రాజమౌళి మాట్లాడుతూ భారతీయులందరికీ పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్నది. మన రాజ్యాంగం గొప్పదనాన్ని గుర్తు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 2015లో నవంబర్ 26 రోజున రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించింది. వివిధ కులాల ,మతాల, సాంస్కృతుల, ప్రాంతాల భారతీయులు శాంతియుతంగా జీవిస్తున్నారు అంటే అది భారత రాజ్యాంగం గొప్పతనం. హిందువులకు భగవద్గీత, ముస్లిమ్ ల కు ఖురాన్ , క్రిస్టియన్ ల కు బైబిలు ఎలా పవిత్రమో భారతీయులకు భారత రాజ్యాంగం అంత కన్నా ఎక్కువ. రాజ్యాంగం వలన తెలంగాణను కూడా సంపాదించుకున్నాం. బడుగు బలహీన వర్గాలు ఉన్నత వర్గాలతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్ళడానికి ఇది ఒక దిక్సూచిలా వెన్నంటే ఉంటుంది. ఈ రాజ్యాంగాన్ని రచించడానికి దాదాపు మూడు సంవత్సరములు కాలం తీసుకొని వివిధ దేశాలు ఐర్లాండ్ అమెరికా బ్రిటన్ జర్మన్ కెనడా దేశాల నుండి వారి యొక్క రాజ్యాంగంలోని మంచి వాటిని తీసుకొని మన రాజ్యాంగం లో పొందుపరచడం జరిగింది. ఇది లిఖిత రాజ్యాంగం, అవసరమైనప్పుడు దీనిని పార్లమెంటు ఉభయ సభలలో రెండింటి మూడు వంతుల మెజార్టీ సభ్యుల ఆమోదంతో సవరణలు చేసుకోవచ్చు. రాజ్యాంగం ఆమోదింపబడి దాదాపు 75 సంవత్సరములు కాలం అయ్యింది. దీని అనుసరించి విద్యార్థులందరూ వారి భావి జీవితాలకు ఉపయోగించుకుంటూ ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ ,హరిత, వెంకటేశ్వరరావు , ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి, లక్ష్మి , చంద్రశేఖర్, మీనాక్షి, విజయలక్ష్మి లు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కరీంనగర్ క్రైం, నవంబర్ 26, ప్రజాజ్యోతి,

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయకుమార్ హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది అందరు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానీమియా ,శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి)**



భారతరాజ్యాంగదినోత్సవాన్నిపురస్కరించుకొనిడిల్లీడిఫెన్స్‌కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వ్యాసరచన , ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథి గా జిల్లా యువ జన అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని,బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాల న్నారు. నేరాల నిర్మూలనకు,అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణా త్యాగం చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారిని ఆదర్శంగా తీసుకొని భావి తరాలకు మనం ఆదర్శప్రాయంగా ఉండాలని, ,దేశ నిర్మాణంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ,యువజన సంఘాల నాయకులు తోర్తి శ్రీనివాస్,నక్క ప్రమోద్,సాయి,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి అడ్డంగా ఏర్పాటు చేసిన బోర్డు ను తొలగించాలి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి)**




కరీంనగర్ పట్టణములోని టెలిఫోన్ ఆఫీస్ చౌరస్తా లో గల పొట్టి శ్రీరాములు ఐలాండ్ సర్కిల్లో మెప్మా డిపార్ట్మెంట్ చిరునామా పేరిట ఏర్పాటుచేసిన బోర్డు పై పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు మంగళవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా పొట్టి శ్రీరాములు జయంతి,వర్ధంతి రోజులలో కార్యక్రమాలు నిర్వహించడానికి అక్కడి ప్రాంతంలో ఏర్పాటుచేసిన బోర్డు అడ్డంకి గా ఉందన్నారు .ఆ బోర్డు ఏర్పాటు వల్ల పొట్టి శ్రీ రాములు విగ్రహం కనిపించడం లేదని , వెంటనే బోర్డును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. మున్సిపల్ కమిషనర్ను కలిసిన వారిలో కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ , ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్,యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ,,చిట్టుమల్ల రాహుల్, యాంసాని కృష్ణ తదితరులు ఉన్నారు.

# సింగరేణి లో ఏఐటియూసి నిరసన




**గోదావరిఖని, నవంబర్ 26(ప్రజాజ్యోతి)**

మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆందోళన వ్యక్తం చేసింది.మంగళవారం సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్టుమెంటులో యూనియన్,నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎంఎ గౌస్ మాట్లాడుతూ కార్మిక వర్గం దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు,సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకున్నట్లు చెప్పారు.ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4కోడులుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు.పరిశ్రమల్లో యాజమాన్యాలు అమలు చేస్తే సంఘటిత,అసంఘటిత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని వారు పేర్కొన్నారు.కొత్త లేబర్ కోడుల అమలు వల్ల కార్మికుల్లో అభద్రతా భావం పెరిగె ప్రమాదం ఉందని,ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య మరింత పెరిగె ప్రమాదం ఉందని వాపోయారు.కొత్త లేబర్ కోడుల వల్ల చట్ట బద్ధమైన కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత,ఎనిమిది గంటల పని దినాలు దక్కవన్నారు.బిజెపి తీసుకొచ్చిన ఈ బిల్లు 2020 లోనే చట్టం గా రూపొందినప్పటికిని, దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అవి ఇంకా అమలు కాలేదని వారు పేర్కొన్నారు.సింగరేణి లో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు చాలిచాలని వేతనాలతో కుటుంబాలను పోషించేందుకు అనేక అవస్తలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని,కనీస సౌకర్యాలు కల్పించాలని,కార్మిక బీమా అమలు చేయాలని,ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28 న జరిగె స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు సోహెల్,పర్లపెల్లి రామస్వామి,తాని రాజబాబు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగించిన ఎస్సై

**కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణానికి చెందిన రాసబత్తుల అభిలాస్ అనే యువకుడు ఈ నెల 15,వ తేదిన కోరుట్ల పట్టణ శివారులో తన ఫోన్ పొగొట్టుకున్నాడు. ఈ మేరకు వెంటనే అభిలాస్ కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి మంగళవారం బాధితుడి అన్న మనిష్ కు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

# జడ్పీ బాయ్స్ హై స్కూల్లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి**



భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కోరుట్ల జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ లో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించా రు. ఇందులో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీని నిర్వహించి మానవహారం చేపట్టారు. రాజ్యాంగ పీఠికతో ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ దినోత్సవం గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ ప్రసాద్, జయలక్ష్మి, జమున, లత, కృష్ణమోహన్, కృష్ణమాచారి, కృష్ణరాజన్, భాను, రామకృష్ణశాస్త్రి, నరేందర్, కిషన్, అశోక్, యూసుఫ్ అలీ, సైఫ్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**చొప్పదండి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రామడుగు మండలం లోని వన్నారం గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం భూమిపూజ చేశారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వములో ప్రజా ప్రభుత్వం ఏర్పడి జనరంజక పాలన సాగిస్తున్నదన్నారు. సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్నిచర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో వన్నారం , కొక్కెరకుంట గ్రామలను అన్నిరంగాల్లో అబివృద్ధి చేయడానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల , పి ఎ సి ఎస్ చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మర వేణి తిరుపతి , మాజీ ఎంపీపీ లు జవ్వాజి హరీష్, వీర్ల నర్సింగ రావు , మాజీ ఏఎంసీ చైర్మన్ అంజని ప్రసాద్ , మాజీ సర్పంచ్ కొల రమేష్, మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్ అనిల్ కిరణ్ తహశీల్దార్, వెంకటలక్ష్మి ఎంపీడీవో రాజేశ్వరి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**మెట్ పల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:**

మండలంలోని వేంపేట్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణి చేసారు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిగొప్ప రాజ్యాంగం మనదని, అందరికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారానే సాధ్యమయ్యాయని, అటువంటి రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేంపేట్ శాఖ అధ్యక్షులు గన్యారపు శ్రీనివాస్, కోశాధికారి మ్యాదరి శివాగ్ని, గౌరవాధ్యక్షులు మగ్గిడి ప్రసాద్,నాయకులు మ్యాదరి భూమయ్య,బింగి రవి, గోరుమంతుల రఘు,బింగి కార్తీక్, మగ్గిడి నారాయణ,పెంటపర్తి శ్రీనివాస్, పెంటపర్తి నర్సయ్య,తేలు నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శివ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన ఏఎస్సై మృతి

**కరీంనగర్ క్రైం, నవంబర్ 26,ప్రజాజ్యోతి,**



ఇంట్లో సిలిండర్ పేలి అగ్నిప్రమాదానికి గురైన ఏఎస్సై చికిత్స పొందుతూ మృతి మంగళవారం మృతి చెందారు,కరీంనగర్ లోని సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి. రామస్వామి ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు.చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.తొమ్మిది రోజుల అనంతరం చికి త్స పొందుతూ మంగళవారం ఉదయం ఆయన మృతి చెందారు. తోటి పోలీసులు ఏఎస్సై రామస్వామికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,

# టీజీవో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...





**సిరిసిల్ల: నవంబర్ 26 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీవో సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు సిరిసిల్ల పట్టణంలోని అంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారిగా పి.శ్రీరామ్ రెడ్డి (టీజీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ) వ్యవహరించారు, ముఖ్య అథితులుగా హాజరైన టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎలూరి శ్రీనివాస్, ఎ.సత్యనారాయణ ఇరువురి సమక్షంలో నిర్వహించిన ఎన్నికలకు జిల్లాలోని ప్రముఖ అధికారులు, గెజిటెడ్ హోదా గల సంఘ సభ్యులు సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 30 శాఖల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ ఎన్నికలలో జిల్లా నూతన అధ్యక్షులుగా సమరసేన్, జిల్లా కార్యదర్శి గా సయ్యద్ జబీ ఉల్లా, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జె.రాజు, కోశాధికారి అబ్దుల్ రసూల్ అహ్మద్, ఉపాధ్యాక్షులుగా డా॥ అంజిరెడ్డి, అబ్దుల్ వాజిద్, న్.శరత్ కుమార్, న్ఆర్ మల్హొత్రా, ఎం.జానకి, జాయిం ట్ సెక్రటరీలు జి.సాయికిరన్, బి.శ్రీకాంత్, వి.చంద్ర కళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సాగర్, పబ్లిసిటి సెక్రటరీ బి.కిరన్, ఆఫీస్ సెక్రటరీ కె.వరున్, కల్చరర్ సెక్రటరీ కె.వినోద్, స్పోర్ట్స్ సెక్రటరీ v.లక్షణ్, అలాగే ఎక్జిక్యూటివ్ మెంబ ర్లు గా ఆర్.శేఖర్, ఎ.కవిత, న్.భాగ్యలక్ష్మి, ఎం.శ్రావ్యపటేల్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు, నూతన కమిటి సభ్యుల కాలపరిమితి 3 సంవత్సరాల పా టు ఉంటుందని, నిర్వాహకులు తెలిపారు. ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించిన శ్రీరామ్ రెడ్డి కి సహకరించిన డా॥ కె.రామారావ్ (రంగారెడ్డి అధ్యక్షులు ) కి జిల్లా నూతన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బి.శ్యామ్, ఉపేందర్ రెడ్డి, ఎ.జగన్ మొహన్, ఎ.పరమేశ్వర్, శిరీష, సుజాత మరియు టీఎన్జీవో అధ్యక్షులు ప్రవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమ అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యంగా నిర్మాత డా॥ అంబేద్కర్ చిత్రపటానికి సభ్యులంతా నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి సలహాదారుడికి ధన్యవాదాలు తెలిపిన సుజిత్ రావు



**మెట్ పల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:**

ఇటీవల జరిగిన మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన ముఖ్య మంత్రి సలహాదారుడు నరేందర్ రెడ్డి ని మంగళవారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆధ్వర్యంలో కలిసి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మిర శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మొగిలిపేట వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే దేశానికి సముచిత స్థానం

### రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్



**గోదావరిఖని, నవంబర్ 26(ప్రజాజ్యోతి )**

రాజ్యాంగం వల్లే దేశానికి ప్రపంచంలో సముచిత స్థానం లభించిందని రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన రాజ్యాంగ ప్రవేశిక చదివారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పౌరులు రాజ్యంగం ద్వారా సంక్రమించిన హక్కులతో పాటు భాధ్యతలు కూడా నిర్వర్తించాలన్నారు. అంబేద్కర్ మార్గ నిర్దేశం లో రూపొందిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్విని, బాల రాజ్ కుమార్, నాయకులు సలీం, పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, డి.ఇ.షాభాజ్ సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఐ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 6 లోగా విగ్రహాలపై ముసుగులు తొలగించాలి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి )** తిమ్మాపూర్ మండలం లోని బస్ స్టేషన్ ముందు గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను డిసెంబర్ 6 లోగా తొలగించాలని నూతనంగా ఏర్పాటు చేసిన జేఏసి సభ్యులు డిమాండ్ చేసారు. తిమ్మాపూర్ మండలం లోని బస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన విగ్రహాల పై ముసుగులను తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం పై ప్రశ్నించే క్రమంలో మంగళవారం జేఏసి ని ఏర్పాటు చేసారు. మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించడం లో జేఏసి తీసుకునే ప్రతీ నిర్ణయానికి సభ్యులు కట్టుబడి పనిచేయాలని అన్నారు. విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించేందుకు నిరసన కార్యక్రమాలను రూపొందించి డిసెంబర్ 6 లోగా కార్యాచరణ కోసం ఏర్పాట్లు చేయాలని కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు ముక్త కంఠంతో పేర్కొన్నారు. జేఏసి కన్వీనర్ లు గా మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, దుండ్ర రాజయ్య, బోయిని తిరుపతి, అంబాల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బోయిని కొమురయ్య, కనకం రాములు, మాతంగి అశోక్, ఎడ్ల జోగిరెడ్డి, మీసాల అంజయ్య, మాతంగి లక్ష్మణ్, వడ్లూరి శంకర్, బోయిని తిరుపతి, సముద్రాల లక్ష్మణ్, కనకం ఆంజనేయులు, పార్నాంది జలపతి, కోరెపు లక్ష్మణ్, బోయిని కృష్ణబాబు, వేల్పుల ఓదయ్య, రాచమళ్ళ దుర్గా ప్రసాద్, బూట్ల శ్రీనివాస్, కిన్నెర అనిల్, రెడ్డి గాని రాజు, సందుపట్ల మల్లేశం, చింతం శ్రీనివాస్, నగునూరి బాబు, గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ మురళి, ఖమ్మం కృష్ణ, కొమ్ము సంపత్, ఉప్పులేటి మండలం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం – 75వ వసంతం



**కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి**

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిన సందర్భంగా, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. ముస్లిం సంచార తెగల. రాష్ట్ర సలహాదారులు మహమ్మద్ ముజాహిద్, కోరుట్ల బస్టాండ్ చౌరస్తాలో భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, "మన దేశానికి న్యా యం, స్వేచ్ఛ, సమాన త్వం మరియు సౌభ్రాతృత్వం వంటి సూత్రాలను అందించిన భారత రాజ్యాంగం, ప్రతి పౌరుని సమానంగా గౌరవించే విధం గా రూపొందించబడింది. దాన్ని అమలు చేయడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. వివక్ష మరియు అన్యా యం లేకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే వాతావరణాన్ని సృష్టించేం దుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "మన రాజ్యాంగం అన్ని మతాలను ఒక్క చోట తీసుకువచ్చి, దేశం మొత్తం గర్వంగా అనుసరించే గ్రంథంగా మారింది. "భారత రాజ్యాంగం ప్రపం చ దేశాల మొత్తం గర్వించగల, సమాజాన్ని సమానంగా, సహజంగా వాడుకు నేలా రూపొందించబడింది. ప్రజాస్వామ్యంగా భారతదేశాన్ని ముందుకు నడిపిస్తోంది" ఈ దినో త్సవ వేడుకలు భారత పార్లమెంట్ ఆమోదించి, నేటికి 75 సంవత్సరాలు పూర్తి కావడం గర్వకారణం అని ఆయన అన్నారు. యునై టెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జర్నల్ సెక్రెటరీ. మహమ్మద్. మసీయుద్దీన్. జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖ య్యూం. కోరుట్ల పట్టణ జర్నల్ సెక్రెటరీ ఎం. ఏ. జమీల్. కోరుట్ల పట్టణ కోశాధికారి అదనాన్ షకీల్. మొహమ్మద్ అబ్దుల్ బారి కోరుట్ల వైస్ ప్రెసిడెంట్ ఎంపిజే. అబ్దుల్ జలీల్. అబ్దుల్ బారి. సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొని, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### స్రవంతి కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య




**జమ్మికుంట, నవంబర్26, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ రాజ్యాంగం మౌలిక స్వరూపం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం కలలుగన్న భారతదేశంలో పౌరులందరికీ హోదాలోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని సాధించటం పౌరులందరికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సమాన ప్రాతిపదికగా అందించడం పాలకుల కర్తవ్యంగా ఉండాలన్నారు. భారత సుప్రీంకోర్టు నిన్న భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో 1976లో 46 రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను ప్రవేశపెట్టడం సరైనదే అని తీర్పు ఇవ్వటాన్ని ఆహ్వానిస్తున్నాం అన్నారు. అనంతరం ప్రశాంత్ విద్యార్థులతో రాజ్యాంగ ప్రవేశికను చదివి, సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త స్రవంతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, డైరెక్టర్ లు కొండ విజయ్, రహమాన్, మానవ హక్కులు వేదిక సభ్యులు అచ్యుత్, ప్రశాంత్, పవన్ లు పాల్గొన్నారు..

## రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**మెట్ పల్లి, నవంబర్26, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్ పల్లి పట్టణం పోలీస్ స్టేషన్ ఆవరణలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ..సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు అందరికీ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని, చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా వారి యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు డిఎస్పి సూచించారు.



# ఆధ్యాత్మిక భావన సమాజ హితాన్ని కోరుకుంటుంది

**పి సుగుణాకర్ రావు బిజెపి సీనియర్ నాయకులు**

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి)*



కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ గాంధీ రోడ్ లోని టీటీడీ కళ్యాణమండపం ఆవరణలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోత్సవాలతో భక్తి పాటలతో టీటీడీ ప్రాంగణం మారు మ్రోగింది. వేలాది భక్తులు దైవస్మరణతో దీపాలను వెలిగించారు. బిజెపి నాయకులు పి సుగుణాకర్ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తి భావన, ఆధ్యాత్మికత మానవన్ని చక్కటి మార్గంలో నడిపిస్తుందని, దైవచింతనతో సమాజ హితంకొరకు పాటుపడతారని అలాంటి భక్తి భావనను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన దేశంలో ప్రజాస్వామ్య విలువలు శాంతిభద్రతలు ఉండటానికి ప్రధాన కారణం మన సమాజంలో తరతరాల నుండి వస్తున్న ఆచారాలు సాంప్రదాయాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. మనవులు తన కుటుంబంతో, సాటివ్యక్తులతో, ప్రకృతిలో ఎలాజీవించాలనే అనేక విషయాలు మన పూర్వీకులు మనకు వారసత్వంగా తెలుపుతూ వస్తున్నారని అందుకే మన దేశం ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని తెలిపారు. మన సమాజం దేశం సమైక్యంగా సంక్షేమ దిశలో పయనించుటకు మనలో ఉన్న ఆధ్యాత్మిక భావన కారణమని అలాగే మన పురాణాలు, శాస్త్రాలలో తెలిపిన విధంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం శ్రీ మహేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తిక మాసం మనకు ఎంతో విశిష్టమైనదని శివకేశవులు ఇరువురిని ఈ మాసంలో పూజిస్తారని, దీపారాధన ఉద్దేశం కేవలం చీకటిని తొలగించుట మాత్రమే కాదని మనలోని, సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంపొదించుటడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, భక్తులు, గంప జగన్, హరికుమార్ గౌడ్, మహిపాల్, భాగ్య, శైలజ, విజయలక్ష్మి, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, నరహరి, పిట్ల స్వామి, రమేష్, జెడి భగవాన్, మిరియాల్కార్ ఆనంద్ మొలుగురి కిషోర్, సతీష్, శ్రీధర్, పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చాకుంటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి)*



చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ఎద్యుకేషన్, ఇరిగేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చాకుంట గ్రామంలో అన్ని అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. చొప్పదండిని మోడల్ నియోజకవర్గంగా మారుస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి గ్యారెంటీనీ తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. రైతులకు మేలు చేసే అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చాకుంట గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు విలువైన పనులను ప్రారంభించామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, నాలాల నిర్మాణం వంటి అవసరాలు ఇంకా ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా చాకుంట గ్రామ రైతు పొలం వద్ద షెడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సత్యనారాయణ రెడ్డిని, ఉపాధి హామీ కూలీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్, పురం రాజేశం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉంది

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజాజ్యోతి)*



భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ఇతర దేశాల రాజ్యాంగాలకు మన భారతదేశ రాజ్యాంగం ఆదర్శనీయమని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విషయాలు మన భారత దేశ అభివృద్ధికి ఎనలేని సహాయం చేస్తుందని, అభివృద్ధికి మార్గాలు చూపెడుతున్నదని చెప్పారు. మన దేశంలోని పలు అంశాలు రాజ్యాంగ హితమైనవని అదే విధంగా ప్రభుత్వాలు సైతం రాజ్యాంగంలోని విషయాలు అనుసరిస్తూ, వారి యొక్క పరిపాలన కొనసాగిస్తున్నారని దీని ద్వారా భారత రాజ్యాంగం యొక్క విశిష్టత తెలుస్తుందని చెప్పారు. భారతదేశానికి రాజ్యాంగము ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ ప్రజలు ఎంతగానో రుణపడి ఉండాలని గుర్తు చేశారు. వారు చేసిన కృషి కారణంగానే నేడు మన భారతదేశం అభివృద్ధి ఘనంగా సాధిస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రతినిధులందరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగి భారత రాజ్యాంగ నిర్మాతయైన "భారతరత్న" డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, వాటిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. శాసనమండలి ఎన్నికలలో ప్రతి అర్హుడైన పట్టభద్రుడు రాజ్యాంగంలో నిర్దేశింపబడినటువంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. అదేవిధంగా మొదటి దశలో ఓటరుగా నమోదు చేసుకోనటువంటి పట్టభద్రులు రెండవ దశలో నమోదు చేసుకొని తనకు మద్దతు తెలిపాలని కోరారు. వేడుకలలో భాగంగా పలువురు విద్యావేత్తలను, ప్రతినిధులను ఘనంగా సన్మానించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాపాలనతోనే గ్రామాల అభివృద్ధి

*కొడిమ్యాల, నవంబర్ 26, (ప్రజాజ్యోతి ):*



ప్రజాపాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని పూడూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన అభివృద్ధి పల్లెల సంక్షేమంతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం 2,750 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు మేనేని రాజనర్సింగరావు, రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కొండ సురేఖ



*సుల్తానాబాద్ నవంబర్ 26 (ప్రజాజ్యోతి )*

పెద్దపల్లి జిల్లాలోని సబితం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కొరకు వాహనంలో ద్వారా వెళ్తుండగా. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో వలస కార్మికులు చెప్పులు లేకుండా రహదారి నుండి నడుచుకుంటూ వస్తున్న కార్మిక కుటుంబాన్ని గమనించిన మంత్రి కొండ సురేఖ వెంటనే వాహనం ఆపి . వారి సమస్యలను అడిగి తెలుసుకొని. పక్కనే ఉన్న షాపుకు స్వయంగా తీసుకువెళ్లి వారికి డ్రెస్ తో పాటుగా చెప్పులు కొనిచ్చి మానవత్వం చాటుకున్న రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు

**– డిఎస్పీ అడ్డూరి రాములు**



*కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి*

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి డిఎస్పీ అడ్డూరి రాములు హెచ్చరించారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో 'రౌడీ మేళా' నిర్వహించారు. డిఎస్పీ అడ్డూరి రాములు కోరుట్ల సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని, చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. వారి ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ లో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం



*కోరుట్ల నవంబర్ 26 ప్రజాజ్యోతి*

కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం గుమ్లాపూర్ ఉత్తమ పారిశుద్ధ కార్మికునికి, ఉపాధి హామీ కూలికి సన్మానం చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల పనుల జాతరలో భాగంగా పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు కొత్తపల్లి శంకర్, సురకంటి అరుణ్ రావు, భూసం సతీష్, మంద వెంకటేష్, గంగమల్లయ్య, కొక్కుల శ్రీనేష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, గ్రామ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.